కలెక్టర్‌కు సన్మానం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అవార్డును అందుకున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్‌ను జిల్లా అధికారులు ప్రత్యేకంగా సన్మానించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ గవర్నర్, ఐఆర్‌సీఎస్ అధ్యక్షుడు బిశ్వ భూషణ్ హరిచందన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్‌ను సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో పలువురు అధికారులు సత్కరించారు. డిఆర్‌డిఏ పీడీ బి బాబురావు, మెప్మా పిడి టి రవికుమార్, యర్రగొండపాలెం ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, పెద్దారవీడు మండలం వైసీపీ నాయకులు పాలిరెడ్డి కృష్ణారెడ్డి, వల్లూరు మాజీ సర్పంచ్ హనుమారెడ్డి లు వేర్వేరుగా జిల్లా కలెక్టర్ కు శాలువాలు కప్పి పుష్పమాలలతో ఘనంగా సన్మానించారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

మంత్రి సురేష్‌ను పరామర్శించిన మంద కృష్ణ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆది మూలపు సురేష్‌ను సోమవారం ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పరామర్శించారు. మంత్రి సురేష్‌కు మోకాలు శస్త్ర చికిత్స జరిగిన విషయం తెలిసిందే. సోమాజి గూడలోని ఎశోద హాస్పిటల్‌లో ఉన్న మంత్రి సురేష్‌ను ఆయన కలిసి పరామర్శించారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.

హ్యూమానిటీ ఎక్స్‌లెన్స్ అవార్డు గ్రహీతకు సన్మానం

విశాలాంధ్ర-చీరాల : విద్య రంగంతో పాటు వివిధ రంగాలలో చేసిన సేవలకు వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, యునైటెడ్ నేషన్ పీస్ నుండి అవార్డు అందుకున్న చీరాల సెయింట్ మార్క్స్ లూథరన్ కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపల్ గారపాటి పుష్ప రాజును సెయింట్ మార్క్స్ కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. సోమవారం చీరాల సెయింట్ మార్క్స్ కళాశాలలో గారపాటి పుష్ప రాజుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఈ అవార్డుకు ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఒకే ఒక్కడు పుష్పరాజు మాత్రమేనని విద్యారంగంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న గారపాటి పుష్పరాజుకు ఈ అవార్డును అందజేయటం కళాశాలకు గర్వకారణమని అన్నారు. అవార్డు గ్రహీత పుష్పరాజు మాట్లాడుతూ చిన్ననాటి నుండి ఎంతో కష్టపడి ఇష్టంగా చదువుని కొనసాగించినందువలననే తాను ఈరోజు ఈ స్థాయికి వచ్చానని తమ కళాశాలలో చదివే పిల్లలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతోపాటుగా చీరాల పరిసర ప్రాంతాల్లో వివిధ సేవా కార్యక్రమాలు చేసినందుకుగాను వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారు తనని గుర్తించి ఈ అవార్డును అందజేయటం తన బాధ్యతను మరింతగా పెంచిందని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని సమాజం బాగు కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. తదనంతరం పుష్పరాజు దంపతులకు కళాశాల యాజమాన్యం విద్యార్థులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ కమిటి సభ్యులు, విద్యార్థులు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీఐ

రికార్డులను పరిశీలిస్తున్న సీఐ రామకోటయ్య

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి సీఐ రామకోటయ్య సోమవారం తాళ్లూరు పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆయన పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు .తదనంతరం పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులతో మాట్లాడుతూ వారి విధులు, బాధ్యతలు గురించి వివరించారు. నేటి సమాజంలో పోలీసుల పాత్ర కీలకమైనదని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళా పోలీసులు గ్రామ సచివాలయ పరిధిలో ఉంటూ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని తెలిపారు. శాంతి భద్రతలను కాపాడవలసిన బాధ్యత పోలీస్ శాఖ పై ఉన్నదని ఆయన తెలిపారు. దర్శి సర్కిల్ పరిధిలో నేరాలు తగ్గుముఖం పట్టాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై బి నరసింహారావు, ఏ ఎస్ ఐ మోహన్ రావు, పోలీసు సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

దోర్నాల గ్రంథాలయంలో ఎగ్జిబిషన్ ప్రారంభం

ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్న దోర్నాల సర్పంచి చిత్తూరి హారిక

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాలలోని స్థానిక గ్రంథాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి హారిక ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, గ్రంథపాలకులు వెంకటేశ్వరరెడ్డిలు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్ర గురించి చిత్రాల ద్వారా ఎగ్జిబిషన్ ద్వారా ఫోటో రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దర్శనం నాగయ్య, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు పాత సింగరాయకొండ విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-సింగరాయకొండ : పాత సింగరాయకొండలో అక్టోబర్ 23,24 తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాత సింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రాచూరి రేవతి. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.వి రాఘవరావు పిడి ఎండి అన్వర్ సోమవారం ప్రకటనలో తెలియజేశారు. జాతీయస్థాయికి ఎంపికైన రేవతి పంజాబ్‌లోని లుధియానాలో 4వ తేదీన జరిగే జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలలో పాల్గొంటున్న విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

కటారు వారి నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా



విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని యడవల్లి పంచాయతీ అంకిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన కటారు చిన్న రంగస్వామి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నాను వారి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం

ఘనంగా ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

యర్రగొండపాలెంలో ఏఐటీయుసీ జెండాను ఆవిష్కరిస్తున్న భవనిర్మాణ కార్మికులు

చీరాలలో..

మార్కాపురంటౌన్‌లో..

పెద్దదోర్నాలలో..

పామూరులో జెండాను ఎగరవేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కార్మిక హక్కుల కోసం నాటినుండి నేటి వరకు 103 సంవత్సరాలుగా రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్న కార్మిక సంఘం ఏఐటీయూసీ అని భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి మల్లికార్జున అన్నారు. ఏఐటీయుసీ 103 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సీపీఐ కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పీరా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దాసరి మల్లికార్జున మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో కార్మిక హక్కులకు, ఉద్యోగ భద్రతకు పెను ప్రమాదం సంభవించే విధంగా చట్టాలను తెస్తున్నారని దుయ్యబట్టారు. దారి మళ్లిన సంక్షేమ బోర్డు నిధులను తిరిగి జమ చేయాలన్నారు. 2018 సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్ వెంటనే రిలీజ్ చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణగౌడ్, సీపీఐ మండల కార్యదర్శి కే గురవయ్య, ఏఐటియుసి మండల కార్యదర్శి ఆవుల యోగయ్య, సీపీఐ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసమే ఏఐటీయూసీ

విశాలాంధ్ర-చీరాల : స్వాతంత్ర్యానికి ముందు అనేక పరిశ్రమలలో పనిచేసే లక్షలాది మంది కార్మికులు శ్రమ దోపిడికి గురౌతున్న సందర్భంలో భారతదేశంలో తొలి కార్మిక సంఘంగా ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆవిర్భవించి సోషలిస్ట్ సమాజ నిర్మాణం కొరకు, బానిస బతుకుల నిర్మూలన కొరకు, శ్రమ జీవులకు అండగా గత 103 సంవత్సరముల నుండి ఏఐటీయూసీ నిరంతరం పని చేస్తుందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. చీరాలలోని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆవిరావే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం, ముంతవారి సెంటర్లో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మేడ వెంకట్రావు,సీపీఐ కార్యదర్శి సి హెచ్ ప్రకాష్ మాట్లాడుతూ ఉన్నత విద్యతో కార్మికుల జీవితాలలో వెలుగులు నింపవచ్చని, పని పోరాటం కార్మికుల ఆయుధాలుగా ఉండాలని,కార్మికుల పిల్లలు ఉన్నత విద్యా అభ్యసించాలని అన్నారు. ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా వేతన సవరణ చట్టం,ఫ్యాక్టరీల చట్టం, కాంట్రాక్ట్ లేబర్ చట్టం, ఎనిమిది గంటల పనిదినం, పనికి తగిన వేతన చట్టం, ఉద్యోగ భద్రతతో కూడిన విశ్రాంతి శెలవులు, అనేక ప్రయోజనాలతో పాటు సంక్షేమ బోర్డులు కేంద్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

మార్కాపురంలో ఘనంగా ఏఐటీయూసీ వేడుకలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మార్కాపురం ఏఐటీయూసీ 103 సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా కొత్త మార్కెట్ ముఠా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి ఏరియా ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసింలు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ 1920లో అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఆవిర్భావ వించినది. స్వాతంత్రం రాకముందే లక్షలాది కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం 44 కార్మిక చట్టాలు సాధించుకున్నది ఇప్పుడున్న బిజెపి గవర్నమెంట్ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లు విభజన చేయడం జరిగిందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉపాధ్యక్షులు మేడిమి రంగస్వామి, జి వెంకటేశ్వర్లు, షేక్ షేఫీవుల, తిరుమలయ్య, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ దినోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దోర్నాల భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆఫీస్ ఆవరణంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీపీఐ మండల కార్యదర్శి విశ్వరూప ఆచారి ప్రకాశం జిల్లా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి తిరుమలయ్య, నటరాజ్ ముఠా వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కోటపాటి కాశయ్య జండా ఆవిష్కరించడం జరిగింది . రెండవ జెండాను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి విశ్వరూప చారి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నటరాజ్ ముఠా వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి వెంకటేశ్వర్లు వైస్ ప్రెసిడెంట్ పోలిశెట్టి పాపయ్య ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ ఎస్ కే రఫీ, కే కాశిరెడ్డి, కే కాశయ్య, ఆర్ రాముడు, పి మౌలాలి మరియు హమాలీలు కుకింగ్ ఏజెన్సీ సభ్యులు వివిధ ప్రజాసంఘ నాయకులు పాల్గొనడం జరిగింది. తదనంతరం స్వీట్లు పంపిణీ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ

విశాలాంధ్ర-పామూరు : ఏఐటీయూసీ వార్షికోత్సవ వేడుకలను పామూరులో కార్మికులు ఘనంగా సోమవారం నిర్వహించారు. స్థానిక కందుకూరు రోడ్ లో ఏఐటీయూసీ జెండాను సెంట్రింగ్ యూనియన్ నాయకులు మాల కొండయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి పాలపర్తి మస్తాన్‌రావు, సిపిఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్‌లు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన భారతదేశంలోని బొంబాయి నగరంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్టీ మౌలాలి ,నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుబ్బారావు, ఏఐటియుసి మండల కార్యదర్శి నరసింహ రావు, సహాయ కార్యదర్శి సూరిబాబు, ఏఐటీయూసీ నాయకులు ప్రసాదు, మహేష్ నారాయణరెడ్డి, మల్లికార్జున మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి
-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పీవీఆర్ చౌదరి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రముఖ కార్మికోద్యమ నాయకులు కామ్రేడ్ గురు దాస్ దాస్ గుప్తా 3వ వర్ధంతి సందర్భంగా కార్మికులు నివాళులర్పించారు . ఏఐటీ యూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఒంగోలు ముఠా కార్యాలయం వద్ద ఏఐటీయూసీ జండాను హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ కందుకూరి సుభాన్నాయుడు జండా ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గురుదాస్ దాస్ గుప్తా చిత్రపటానికి పూలమాళాలు వేసి ఏఐటీయూసీ కార్మికులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.వి.ఆర్. చౌదరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై కక్ష కట్టినట్లుగా వంద స ంవత్స రాలుగా సాధించు కున్న కార్మిక చట్టాలను రద్దు చే సి కార్పొరేటు బహుళజాతి సంస్థలకు కారు చౌకగా బానిసలగా కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. దీన్ని కార్మిక వ ర్గం ఐక్యంగా తిప్పి కొటి కార్మిక చట్టాలను ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలన్నారు.. 8 గంటల పని దినాన్ని పరిరక్షించు కోవాలన్నారు. అన్ని రంగాల కాంట్రాక్టు కార్మికులను పర్మినెంటు చేయాలన్నారు.కనీస వేతనం రూ. 26 వే లు ఇవ్వాలన్నారు.గురు దాస్ దాస్ గుప్తా జాతీయ ప్రదాన కార్యదర్శిగా వు త్త మ పార్లమెంటెరియన్ గా కార్మిక వర్గానికి ఎన లేని సేవచేసారని కొనియాడారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సం స్త లను అమ్మకానికి పెట్టటమే కాకుండా కులాలు మతాల ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి భారత లౌకిక వ్యవస్థ లను ధ్వంసం చేస్తున్నారని తప్పుబట్టారు.భారత రాజ్యాంగాన్ని క్పాపాడుకో వాలన్నారు.ఈ కార్యక్రమం లో బొడ్డపాటి సుబ్బారావు, పి.వి.కృష్ణా రావు, యెద్దు రమేష్, జి.సుధాకర్, కొండమల ఆనంద్, గంగయ్య అనాటి వెంకటేశ్వర్లు ఎస్.కె.అసాద్ హమాలీ కార్మికులు ఆటో కార్మికులు భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేశారు.

యువత సమైక్య భావంతో ముందుకు రావాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

జాతీయ సమైక్యత పరుగును పచ్చజెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, నగర మేయర్ గంగాడ సుజాత

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : భారతదేశం ఉన్నతంగా అభివృద్ధి చెందడానికి యువత సమైక్య భావంతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చెప్పారు.

యువజన సంక్షేమ శాఖ, స్టెప్, మెప్మాశాఖల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రకాశం భవనం వద్ద ఏర్పాటుచేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, మేయర్ గంగాడ సుజాత కలసి పుష్ప మాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్, మేయర్ కలిసి జాతీయ సమైక్యత పరుగు కార్యక్రమానికి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. మినీ స్టేడియం వరకు సాగిన కార్యక్రమంలో యువతీ యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. తదుపరి మినీ స్టేడియంలో మానవహారం నిర్వహించారు. మన మంతా ఒక్కటే, ఒకే దేశం-ఒకే జాతీయ భావంతో మెలగాలని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. దేశమంతా ఒకేసారి ఇలాంటి కార్యక్రమాలు జరగడం సంతోష దాయకమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ కె.నాగేశ్వరరావు, డీఆర్డీఏ పిడి బి.బాబురావు, మెప్మా పిడి టి.రవికుమార్, జడ్పీ సీఈవో బి.జాలిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావు, డిపిఓ జి.వి.నారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు, ఎన్ సిసి క్యాడెట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువజన సంఘాలు, యువకులు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మిక సమస్యలపై ఏఐటీయూసీ నిరంతర పోరాటం

జెండాను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-కనిగిరి : ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవ సందరరేగా కనిగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గం ఏఐటీయూసీ అధ్యక్షుడు గుజ్జుల బాలిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల కర్షకుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ అహర్నిశలు పోరాటాలు చేస్తూ విజయం సాధిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కోడ్లుగా మార్చి కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జి పి రామారావు, కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, కోటయ్య, నాసర్, కిరణ్ ,మస్తాన్, రవి ,మధు, శేషయ్య, మస్తాన్వలి, ఐజాక్ సామేలు తదితరులు పాల్గొన్నారు.

బదిలీల షెడ్యూల్ ప్రకటించాలి

విశాలాంధ్ర-బల్లికురవ : ఉపాధ్యాయుల బదిలీల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని స్కూల్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.నరోత్తమరెడ్డి, ప్రధాన కార్యదర్శి చింతల సుబ్బారావులు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీనియర్ అటెండెన్స్ యాప్ సర్వర్ సామర్థ్యం పెంచాలని, సామర్థ్యం తక్కువగా ఉన్న కారణంగా పలువురు ఉపాధ్యాయులు అటెండెన్స్ కోల్పోవలసి వస్తుందని వివరించారు.ఉమ్మడి సీనియార్టీ ప్రకారం స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కనిపించాలని డిమాండ్ చేశారు.సిపిఎస్ రద్దు చేయాలని,అదేవిధంగా పిఆర్సిడిఏ ఎరియర్స్ లను వెంటనే విడుదల చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ల విడుదలలో కూడా ప్రభుత్వం మరింత చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.

పండ్ల తోటల రైతులను ఇబ్బంది పెట్టొద్దు

ఉపాధి కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న రైతులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : పండ్ల తోటల బిల్లుల చెల్లింపులో రైతులను ఇబ్బంది పెట్టవద్దని జడ్పీటిసి తాతపూడి మోజెస్ రత్నం రాజు అన్నారు. స్థానిక ఉపాధి పథకం కార్యాలయంవద్ద సోమవారం పసుపుగల్లు చెందిన 30 మంది రైతులు ధర్నా నిర్వహించారు. పసుపుగల్లు గ్రామానికి చెందిన 30 మంది రైతులు 78 ఎకరాలలో జామ. దానిమ్మ. బత్తాయి పండ్ల తోటలు సాగు చేశారు. గత మూడు నెలలుగా రైతులకు బిల్లు చెల్లించకుండా నిలిపివేయడంతో సర్పంచి వరగాని సుందర రావు. బిజ్జం వెంకట సుబ్బారెడ్డితో కలిసి ఉపాధి కార్యాలయంకు చేరుకున్నారు. పండ్ల తోటల బిల్లు ఎందుకు చెల్లించడం లేదని ఈసీ బి వెంకట ఈశ్వరి దేవిని నిలదీశారు. దీంతో ఈసీ వెంకట ఈశ్వరి దేవి స్పందిస్తూ క్షేత్ర సహాయకుడు చింత వెంకట శ్రీనివాస్‌రెడ్డి సకాలంలో ఎం బుక్‌లు. మస్టర్ సీట్లు అందజే యకపోవడం వలనే ఆలస్యం అయ్యిందన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర సహాయకుడు ఈసీ మధ్య వాగ్వాదం జరిగింది. ఈ ఇద్దరి వ్యక్తిగత కారణాల మధ్య రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆగ్రహంవ్యక్తం చేశారు. రైతులు తమ పొలాల్లో గడ్డి కలుపు లేకుండా తీయించుకుంటే బిల్లు చెల్లిస్తామని ఈసీ తెలిపింది అనంతరం రైతులతో కలిసి ధర్నాకు దిగారు. అధికారుల జోక్యంతో బిల్లులు చెల్లిస్తామని అంగీకరించడం తో రైతులు ధర్నా విరమించారు. ధర్నా చేసిన వారిలో దారం తిరుపతిరెడ్డి. పందుగుల నరసింహ రెడ్డి. ఇందూరి సుబ్బారెడ్డి. బిజ్జం కృష్ణారెడ్డి. పందుగల శ్రీనివాస్ రెడ్డి. మరియు 30 మంది రైతులు ఉన్నారు.

తురకపాలెంలో మద్దిశెట్టి రవీంద్ర పర్యటన

తిరుపతిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రవీంద్ర తదితరులు

విశాలాంధ్ర-తాళ్లూరు : దర్శి శాసన సభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర సోమ వారం మండలంలోని తురకపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు కుమ్మిత జయరామిరెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి మృతిచెందగా ఆయన దశదినకర్మలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతులు తిరుపతిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు జయరామిరెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను కలసి వారిని ఓదారుస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా, మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షులు మారం ఇంద్రసేనారెడ్డి, దర్శి మున్సిపాలిటీ వార్డు సభ్యులు వి.సి. రెడ్డి ,సర్పంచులు సిహెచ్ సుబ్బారావు, కాలేషా వలి, వైసీపీ నాయకులు పులి ప్రసాద్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ఇతర వైసీపీ నాయకులు, గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుష్పావతి మహోత్సవానికి హాజరైన 'ఏలూరి'



విశాలాంధ్ర-మార్టూరు : పర్చూరు నియోజకవర్గ సాంస్కృతి విభాగం అధ్యక్షులు వంగ వోలు నాగేశ్వరరావు కు మార్తె పుష్పవతి వేడుకకు పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు హాజరై చిన్నారి కుందనా తన్విని ఆశీర్వదించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఏలూరిని నాగేశ్వరరావు మార్టూరు నాయకులు స్వాగతం పలికారు.

రేషన్‌బియ్యం అక్రమాలు ఆపండి

విశాలాంధ్ర-శింగరాయకొండ : రేషన్‌బియ్యం పేద ప్రజలకు అందకుండా కొంతమంది దళారీ నాయకులు చేరి అక్రమాలకు పాల్పడుతున్నారని శింగరాయకొండకు చెందిన సయ్యద్ అబ్దుల్ ఖాదర్ అనే వ్యక్తి స్పందనలో కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం సమర్పించారు.తాను గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సమయంలో ఒక నెలపాటు అక్రమాలు జరగలేదని ఆతరువాత మామూలుగానే మారిపోయిందన్నారు.కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన సమయంలో అక్రమరేషన్‌బియ్యం తరలిస్తున్న లారీ ని పట్టుకున్న పోలీసులు కేసు నమోదు చేశారని కలెక్టర్‌కు తెలిపారు. కానీ తిరిగి నెలరోజుల్లోనే అక్రమాలు ఆరంభమయ్యాయని, ఈరేషన్ బియ్యం తరలింపుపై కలెక్టర్ కఠిన నిర్ణయాలు తీసుకుని దాడులు నిర్వహించాలని కోరారు.

జాతి ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు పటేల్

3కే రన్‌లో పాల్గొన్న అధికారులు, విద్యార్థులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతి వేడుకలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ చంద్రమోహన్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రం రాకముందు స్వాతంత్రం తీసుకు రావడానికి ఎన్నో పోరాటాలు చేశారని .దేశ ప్రజల కోసం వీరోచితంగా పోరాడారని కాబట్టి ఆయనకు సర్దార్ అనే బిరుదు వచ్చిందని కొనియాడారు. ఈవోపిఆర్‌డి పి ఓబులేసు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తర్వాత బ్రిటిష్ వారు మన దేశాన్ని ముక్కలు చేసినప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉండి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం ఎస్ కే హజరత్ అలీ, జి భావన్నారాయణ, బాబురావు, చక్రపాణి యాదవ్, ఎన్ పాల్ గాంధీ, అద్దంకి సత్యనారాయణ, రంకెల శ్రీనివాసరావు, నరసింహారావు, ప్రభావతి, జ్యోతి, శ్రీదేవి, విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర-చీరాల : భారత జాతి ఐక్యతకు కృషి చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని విశ్రాంత వైద్యులు ఫ్రాన్సిస్ రాజేంద్రపాల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో పేరాల ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాలొన్నారు. ఇందులో భాగంగా ఆయనచిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సమైక్యత వల్లభాయ్ పటేల్ అనే అంశంపై చిత్ర లేఖనం పోటీలు నిర్వహించగా వివిధ పాఠశాలల నుండీ 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం గెలు పొందిన విద్యార్థులకి నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు చుండూరి కృష్ణమూర్తి, ఆలమూరి నాగేశ్వరరావు, చంద్ర మౌళి, నరేష్, అన్నంరాజు సుబ్బారావు,కూరపాటి వెంకట్రావు, మహానంది, వెన్నెలకంటి శర్మ, మునీరుల్లా ఖాన్, ఉపాధ్యాయులు పవని భానుచంద్రమూర్తి, రాణెమ్మ, కె రాణి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమాలు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల నోడల్ ఆఫీసర్, ఎంపీడీవో ఎస్ నర్సింలు ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ ముగింపు సందర్భంగా సోమవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల లోపు 3కె రన్ పోటీ కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఫోటోలు, వీడియోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులతో గ్రామ పురవీధులలో నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇదేవిధంగా అన్ని పంచాయతీల్లో నోడల్ ఆఫీసర్లు గావ్యవహరిస్తున్న సెక్రటరీ లందరూ జాతీయ ఐక్యత దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డిభూలక్ష్మి, గ్రామ సర్పంచ్ పల్లె పోగు వరాలు, ఎంపీడీవో ఎస్ నరసింహులు, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి మాధవి, పాఠశాల ఉపాధ్యాయ బృందము, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని జాతీయ సమైక్యత దినోత్సవ ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు కొండెపి నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబ ఆధ్వర్యంలో బాలుర,బాలికలు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా త్రీ కే రన్‌ను మండల అభివృద్ధి అధికారి ఈ రజిత, ఎంఈఓ చుంచు పున్నయ్య, ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని మానవహారం నిర్వహించి విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి త్రీ కే రన్ ప్రారంభించారు.

దేశ ఐక్యతలో పటేల్ సేవలు మరవ లేనివి

విశాలాంధ్ర-వెలిగండ్ల : భారతదేశాన్ని ఐక్యత పడుచుటలో సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివని ఎంపీపీ దంపతులు రామణ మహాలక్ష్మమ్మ, తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఎంపీడీవో తాతపూడి సుకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వెలిగండ్ల సెంటర్ వరకు విద్యార్థులతో కలసి 3కే రన్ ర్యాలీ ప్రధానోపాధ్యాయులు చింత విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవా సహాయం, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్ల సుబ్రమణ్యం, సర్పంచ్ లు తాతపూడి సురేష్ బాబు, గజ్జల నాగేశ్వరరావు, కోషన్స్ సభ్యులు షేక్ హమీద్, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, కుప్పన బోయిన వెంకట్రామయ్య, చక్రి పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి శుభ సందర్భంగా పుల్లలచెరువు హైస్కూల్ నందు మండల రెవెన్యూ అధికారి దాసు అధ్యక్షతన యంపిడీఓ రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో మరియు పీడికిటివారిపల్లి హైస్కూల్ పాఠశాలలో మండల విద్యా శాఖాధికారి అధ్యక్షతన 3కె రన్ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల రెవెన్యూ అధికారి దాసు, యంపిడీఓ ఆదిలక్ష్మి మండల విద్యా శాఖాధికారి బి శామ్యూల్ జాన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు యం ఉమ మహేశ్వరరావు, డి జెవి ప్రసాద్, రెండు పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర-పొన్నలూరు : ప్రపంచం మెచ్చిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెరుకొమ్ముపాలెం హైస్కూల్ నందుఉక్కుమనిషి భారతదేశం మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి నిర్వహించారు. చెరువు కొమ్ముపాలెం హైస్కూల్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం అగ్రహారం సెంటర్ వరకు ర్యాలీనిర్వహించారు. విద్యార్థులు మరియు ప్రభుత్వ ఉద్యోగులు సిబ్బంది తదితరులు తోటి ర్యాలీలో పాల్గొన్నారు. అగ్రహారం సెంటర్లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఝాన్సీ రాణిసచివాలయం సిబ్బంది విద్యార్థులు, సర్పంచి బడుగు సత్యమండల కన్వీనర్ పల్నాటి వెంకటేశ్వరరెడ్డి యువజన నాయకుడు పిల్లి తిరుపతిరెడ్డి పలువురుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం స్వతంత్ర భారత మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పీటిసి మారం వెంకటరెడ్డి తదితరులు వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, ఎంపీడీవో కె యుగ కీర్తి, ఎంఈఓ గురజాల సుబ్బయ్య, ఈ ఓ ఆర్ డి ప్రసన్న కుమార్, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ ,మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేషా వలి, ఎస్ ఓ సుజిత, వార్డెన్, మహిళా పోలీసులు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ కార్యదర్శులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత దినోత్సవంలో త్రీకె రన్

విశాలాంధ్ర-తాళ్లూరు : భారత జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన తాళ్లూరులో ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, విద్యార్థినీ విద్యార్థులతో త్రీ కే రన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పచ్చ జెండా ఊపి త్రీ కే రన్‌ను ప్రారంభించారు. అంతకుముందు ఎంఈఓ గురజాల సుబ్బయ్య జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి మూడు కిలోమీటర్ల వరకు పరుగుతీస్తూ ప్రతి ఒక్కరూ కుల, మత, జాతి, వర్గాలకు అతీతంగా జాతీయ సమైక్యతకు కట్టుబడి ఉండాలని నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మారం వెంకట్ రెడ్డి ,మండల ఉపాధ్యక్షులు మంచాల ప్రియాంక నాగార్జున రెడ్డి, ఎంపీడీవో కె యుగ కీర్తి, ఈవోఆర్‌డి ప్రసన్న కుమార్, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, మల్కాపురం సర్పంచ్ ఎస్.కె కాలేషా వలి, గ్రామ కార్యదర్శి చిరంజీవి, ఎస్ఓ సుజిత, సచివాలయ ఉద్యోగులు, మహిళా పోలీసులు, ఊటుకూరు కోటయ్య ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల బాలికలు, సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కొమరోలులో జాతీయ ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర-కొమరోలు : సోమవారం జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల కొమరోలు నందు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాసులు జాతీయ ఐక్యత గురించి ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు విజయ శంకర్ కూడా జాతీయ సమైక్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. మరియు జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ అబ్బూరి అల్లూరయ్య జాతీయ ఐక్యత ప్రతిజ్ఞను విద్యార్థులు మరియు అధ్యాపక సిబ్బందిని అందరి చేత ప్రతిజ్ఞ చేయించి కుల మత ప్రాంతాలకు అతీతంగా జాతీయ ఐక్యతగా ఉండి దేశ అభివృద్ధికి నేటి విద్యార్థులు వారదులుగా ఉండాలని తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థినీ విద్యార్థులు అందరూ జాతీయ ఐక్యతను చాటి చెబుతూ 2కే రన్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : భారత దేశ మొట్టమొదటి ఉప ప్రధాన మంత్రి, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతిని పురస్కరించుకొని, ఫిట్ ఇండియా వారోత్సవాలలో భాగంగా పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో "3కె ఫ్రీడం రన్" నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం "నేషనల్ యూనిటీ డే సందర్భంగా" పాఠశాల మెయిన్ గేట్ నుండి పల్లెపాలెం మెయిన్ సెంటర్ వరకు ఫ్రీడం రన్‌ను నిర్వహించి పాకల మెయిన్ సెంటర్లో విద్యార్థులతో మానవహారాన్ని ఏర్పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల స్లోగన్స్‌తో జాతీయ సమైక్యత ప్రాధాన్యతను తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు హజరత్ అయ్యాఉపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పటేల్‌ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సమాజానికి సమైక్యత ప్రాధాన్యతని చాటి చెప్పిన స్వతంత్ర సమర యోధుడు మాజీ భారత రక్షణ మంత్రి సర్దార్ వల్లభ్ భాయి పటేల్ అని ఆదర్శంగా తీసుకోవాలి ఊళ్ళపాలెం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పి శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థు జాతీయ సమగ్రత రాలీ, మానవ హారంలో పాల్గొన్నారు. ముందుగా ఉన్నత పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు సమైక్యత ర్యాలీ నిర్వహించారు. ఈ సమైక్యత రాలీని ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పి శ్రీనివాసులు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. గ్రామంలో సమైక్యత రాలీ నిర్వహించి ప్రధాన కూడలిలో మానవ హారం చేపట్టారు. జాతీయ సమైక్యత రాలీలో పాఠశాల విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు జే. కరుణ కుమార్, హిందీ భాష ఉపాధ్యాయుడు బండి గోవిందయ్య పాల్గొన్నారు.

పామూరులో ఘనంగా పటేల్ జయంతి

విశాలాంధ్ర-పామూరు : జాతి సమైక్యతకు పోరాడిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎంపీడీవో వి శ్రీనివాసులు కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సోమవారం మండల పరిషత్ కార్యాలయం నుండి చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వరకు విద్యార్థులు, అధికారులు త్రీ కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ నాయకత్వ లక్షణాలను నేటి యువత పునికి పుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్, ఎస్ఐ కే సురేష్‌బాబు, మండల విద్యాధికారి రవీంద్రనాథ్, ఈఓఆర్‌డి బ్రహ్మానందరెడ్డి, ఉపాధ్యాయుల కోటపాటి వెంకటేశ్వర్లు, స్వయంకృషి సేవ సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పామూరులో త్రీ కే రన్ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ గుమ్మ పద్మజ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : విశాలాంధ్ర పెద్ద దోర్నాల. మండలంలోని పలు కార్యాలయాలలో పటేల్ జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. సోమవారం త్రీ కే రన్‌ను ఎంపీపీ గుమ్మ పద్మజ రిబన్ జండా ఊపి ప్రారంభించారు. పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక పంచాయతీ కార్యాలయంలో దోర్నాల సర్పంచ్ చిత్తూరు హారిక మరియు పంచాయతీ కార్యదర్శి మోహన్ రావు, మరియు గ్రంథ పాలకుడు వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయంలో, మరియు ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, ఎంపీపీ గుమ్మా పద్మజ యల్లేష్, మెయిన్ స్కూల్ నందు, ఎంఈఓ మస్తాన్ నాయక్, సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలు వేసి జై ది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సేవలు వెలకట్టలేనివని దేశ సమైక్యతకు ఎంతగానో కృషి చేశారని ఆయన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి లతా బాయ్, చంద్రకాంత్, ఉపాధి హామీ ఏపీ ఓ అన్నపూర్ణ, సచివాల ఉద్యోగులు ఉపాధ్యాయులు వర్ధన్ షేక్ షరీఫ్,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత కొరకు 3కే రన్

జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉషామురళీ, సర్పంచ్ గ్రేస్‌రత్న దేవానంద్

విశాలాంధ్ర-దొనకొండ: జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా స్థానిక రుద్రసముద్రం రోడ్డులో 3కె రన్‌ను ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్న దేవానంద్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్‌పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి 3 కిమీ పరుగులు తీశారు. గంగదేవిపల్లి వైసీపీ నాయకులు కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సిబ్బంది, విద్యార్థులతో కలిసి దర్శి రోడ్డులో 2కె రన్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దావూద్, ఎంఈఓ సాంబశివరావు, ఎస్ఐ కె.అంకమ్మ, కోఆప్టెడ్ సభ్యులు అబ్దుల్‌గఫార్, ఉపసర్పంచ్ ఇమ్రాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మిరపలో యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి

విశాలాంధ్ర- తాళ్లూరు : మిరప పంట సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల రైతులు అధిక దిగుబడి సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం ఆయన లక్కవరం గ్రామంలో పర్యటించి మిరప పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మిరప సాగు చేసే రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ మండలంలో 900 ఎకరాల విస్తీర్ణంలో మిరప సాగు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో మిరప సాగులో సేంద్రియ ఎరువులు వాడకపోవడం, జీవ సంబంధిత ఎరువుల వినియోగం తగ్గడం, సిఫారసు చేసిన దానికన్నా అధికంగా రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం ఎక్కువగా ఉండడం, మేలు రకమైన విత్తనాలు వాడకపోవడం, కాయల నాణ్యత కొరకు సూచనలు పాటించకపోవడం, తదితర ప్రధాన సమస్యల వల్ల మిరప పంటలో దిగుబడి తగ్గుతున్నట్లు ఆయన తెలిపారు .అలాకాకుండా రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తూ, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

దప్పిలి విజయ కుమారిని పరామర్శించిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు మాజీ సర్పంచ్ కీర్తి శేషులు దప్పిలి ప్రసాద్‌రెడ్డి సతీమణి దప్పిలి విజయకుమారి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ చేపించుకోగా సోమవారం గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. విశ్రాంతి తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నా సూచించారు.

ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు తగదు

మాట్లాడుతున్న యువత అధ్యక్షుడు తాతపూడి నాని

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌పై కార్యకర్తలను పట్టించుకోవటం లేదని అసత్య ఆరోపణలు చేయటం మానుకోవాలని వైఎస్ఆర్‌సిపి వెలిగండ్ల యువత అధ్యక్షులు తాతపూడి నాని సూచించారు. సోమవారం మండలంలోని కేంద్రం వెలిగండ్లలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్‌పై కొంతమంది వ్యక్తులు పని కట్టుకొని అసత్య ఆరోపణలు చేస్తూనారని ఒక వార్త పత్రికలో శీర్షిక (విశాలాంధ్ర కాదు) ప్రచురించారని ఇటువంటి మానుకోవాలని వారన్నారు. ప్రజల కొరకు నిత్యం ఇటువంటి ఇబ్బంది వచ్చిన వారి పక్కన చేరి బాధలు తెచ్చేందుకు కృషి చేస్తున్నారని ఎంతోమంది ఎమ్మెల్యేలు మీ నియోజకవర్గంలో పరిపాలించినప్పటికీ ఇటువంటి శాసనసభ్యులను ఎన్నడూ చూడలేదని వారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు జేమ్స్, కాకునూరి చెన్నయ్య, ఇనుగురి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న వాళ్లకి భూ హక్కు



అర్జీలు తీసుకుంటున్న వీఆర్ఓలు, సచివాలయ సిబ్బంది

విశాలాంధ్ర-వెలిగండ్ల : గ్రామ కంటాలు అన్యాక్రాంతం ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్నా వారికి హక్కు పత్రం ఇవ్వడం జరుగుతుందని వైస్ ఎంపీపీలు ఎర్రబోయిన భారతి తాతపూడి మేరీ పుష్ప అన్నారు. సోమవారం మండలంలోని పందుల నాగులవరం సచివాలయంలో అసైన్మెంట్ గ్రామ కంటాలు సాగు చేసుకుంటున్నా వ్యక్తులకు భూ హక్కు పత్రాలు ఇవ్వడంపై అర్జీలు స్వీకరించారు ఈ సందర్భంగా మండల నాయకులు నాగూర్ యాదవ్, జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ కంతలు, అసైన్మెంట్ అన్యక్రాంతమైన భూములలో సాగు చేసుకుంటున్నా వారికి హక్కు పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయం ప్రభుత్వం నుండి రావడం జరిగిందని ముఖ్యమంత్రి సాహసోపేతమైన ఆలోచనతో ప్రజలలో ఆనంద ఉత్సవాలలో ఉన్నారని అన్నారు రైతులు అన్ని వర్గాల ప్రజలకు వైఎస్ఆర్ పార్టీ అద్భుతమైన నిర్ణయాలతో ప్రజలకు మేలు జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచులు దమ్ము లక్ష్మి కుమారి, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి, పందువ సర్పంచ్ మల్లె మహేష్ ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, సాని కొమ్మ శ్రీనివాస్ రెడ్డి, వీఆర్వో పద్మనాభం , పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది మూడు పంచాయతీల్లోని ప్రజలు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి

ధర్నా నిర్వహిస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని ది అగ్రిగోల్డ్ కస్టమర్స్‌అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కంభం మండల గౌరవాధ్యక్షులు షేక్ మహమ్మద్ ఇబ్రహీం అన్నారు. అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై ది అగ్రిగోల్డ్ కస్టమర్స్‌అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారము స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఇబ్రహీం ఆధ్వ ర్యంలో ధర్నా నిర్వహించి, తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని, పలు కారణాలతో రు. 20వేల లోపు డిపాజిట్ చేసిన వారు మూడున్నర లక్ష మంది, 20వేల పైగా డిపాజిట్ వారు ఆరున్నర లక్ష మంది ఉన్నారని, బాధితులందరికీ వారు కట్టిన డబ్బు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్య నాగేశ్వరరావు, మద్దులేటి, పి. ప్రభాకర్ రావు, దార్ల విజయలక్ష్మి, జంగం నాగమణి, ఆర్. శారద, గాలెయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రౌడీలు, గూండాలకు కొమ్ముకాస్తున్న సీఎం

-జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్



మాట్లాడుతున్న రియాజ్

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో గూండాలను, రౌడీలను కాపాడుతూ వారికి కొమ్ము కాస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డేనని జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ఇంఛార్జి శ్రీ షేక్ రియాజ్ ఆరోపించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణం వెనుక పాత్ర ఉందని రిలయన్స్ సంస్థలపై జగన్ దాడి చేయించారని అన్నారు. అధికారంలోకి వచ్చాక అంబానీల దగ్గర ప్యాకేజి తీసుకొని పరిమళ్ నత్వానీకి రాజ్యసభ సీటు కట్టబెట్టారన్నారు. ఎంపీ సీటు కోసం సొంత బాబాయినే పొట్టన పెట్టకున్న చరిత్ర వైసీపీ అధినాయకుడుదని, ఈ విషయం వై.ఎస్.షర్మిల స్వయంగా చెబుతుందని రియాజ్ అన్నారు.

పని భారం తగ్గించాలి

విశాలాంధ్ర-సంతమాగులూరు : మండలంలోని గ్రామ రెవెన్యూ అధికారులు పని భారం తగ్గించాలని రాష్ట్ర రెవెన్యూ అధికారుల సంఘం పిలుపుమేరకు సోమవారం సంతమాగులూరు తాసిల్దార్ అశోక్ వర్ధన్‌కు వినతిపత్రం సమర్పించారు. సెలవు దినాలలో కూడా తమపై పని భారం ఎక్కువ పడుతుందని ఆరోగ్యపరంగా కొంత అస్వస్థకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు.

సత్వర న్యాయం అందిచుటయే లక్ష్యంగా 'స్పందన'

-జిల్లా అడిషనల్ ఎస్పీ కె.నాగేశ్వర రావు
-పోలీస్ స్పందనకు 92 ఫిర్యాదులు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజలు నేరుగా వచ్చి తమ ఫిర్యాదుదారులను వ్రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. పిర్యాదుదారులతో అడిషనల్ ఎస్పీ కె నాగేశ్వరరావు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

కార్తీక మాస పూజల్లో సిద్ధా దంపతులు

విశాలాంధ్ర-చీమకుర్తి : కార్తీక సోమవారం సందర్భంగా చీమకుర్తి పట్టణంలోని హరిహర క్షేత్రం నందు రాష్ట్ర మాజీ మంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాఘవరావు శ్రీమతి సిద్ధ లక్ష్మీ పద్మావతి దంపతులు దేవాలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు వద్ద లక్ష ఒత్తుల దీపారాధన పూజలలో పాల్గొన్నారు. అనంతరం శివాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఆలయ పూజారులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

కార్మికుల అండ ఎర్రజండా

- ఏఐటీయూసీ జిల్లా నాయకులు రామయ్య

విశాలాంధ్ర- త్రిపురాంతకం : కార్మికుల అండ ఎర్ర జండా అని ఏఐటీయూసీ జిల్లా నాయకులు బి రామయ్య అన్నారు. త్రిపురాంతకం మోటార్ వర్కరు యూనియన్ నాయకులు మల్లికార్జున ఆధ్వర్యంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా ఏఐటీయూసీ జండా అవిష్కరణా కార్యక్రమం ముఖ్య అతిథిగా పాల్గొన్న రామయ్య ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున,శాంతారావు, యోహాను, ఎన్నెస్పీ కార్మికులు ఏ శ్రీను, బి శ్రీను, సత్యనారాయణ మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సమస్యలపై ధర్నా



విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం దగ్గర జర్నలిస్టు సమస్యలపై ధర్నా కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమానికి ఏపీ ఈజేయూ అధ్యక్షులు మల్లేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గత మూడు సంవత్సంముల నుంచి ఈ ప్రభుత్వంలో జర్నలిస్టులకు ఎటువంటి న్యాయం జరగటం లేదని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 26 వేల అక్రిడేషన్ ఉంటే ఈ ప్రభుత్వంలో 7000 అక్రిడేషన్లకు కుదించారంటే 90 శాతం అక్రిడేషన్లు నిబంధనల పేరుతో తొలగించినారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో ప్రభుత్వ ప్రకటనలు స్మాల్ అండ్ మీడియా వారికి కూడా ఇచ్చేవారు, ఈ ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా స్థానిక పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర కన్వీనర్ మేకపాటి మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు నెల్లూరు జిల్లా ఓజిలి మండలంలో పాద యాత్ర చేస్తున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు జి శివకుమార్, ఉడతా రామకృష్ణ నాయకత్వంలో కొంతమంది జర్నలిస్టులు కలిసి జర్నలిస్టులు సమస్యలపై వినతపత్రం ఇచ్చారు. జగనన్న వినతిపత్రం క్షుణ్ణంగా పరిశీలించి మన ప్రభుత్వం వచ్చినాక జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ప్రభుత్వ ప్రకటనలు, హెల్త్ కార్డులు, ఇంటి నివేశన స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా జర్నలిస్టులు కోసం ఒక కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. జగనన్న ముఖ్యమంత్రి అయినాక ప్రమాణ స్వీకారం రోజే జర్నలిస్ట్ ఫైల్ పై సంతకం చేసి నమ్మించారు. ఆ తర్వాత ఆరు నెలల లోపే జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జర్నలిస్టులకి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ తరపున విజ్ఞప్తి చేయడమైనది. ఒకవేళ ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు సోదరులు ఉద్యమ బాట పడతామని హెచ్చరించారు. స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ని కలసి జర్నలిస్టు సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. కలెక్టర్ జిల్లాలోని జర్నలిస్టుల కోసం ఒక మీటింగ్ ఏర్పాటు చేస్తాను అక్కడే సమస్యలు తెలుసుకుని జర్నలిస్టులకు న్యాయం చేస్తానని త్వరలో తేదీ స్థలము పై నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్లేశ్వరి తెలుగు తల్లి ఎడిటర్ మేకపాటి మాల్యాద్రి, బొడ్డు శ్రీనివాసులు ఉద్యోగులు పాట్లు ఎడిటర్ గద్దల శివాజీ, భారత్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ జోగి శ్రీనివాసులు. ప్రకాశం వెలుగు ఎడిటర్ విజయ్ కుమార్ ప్రకాశం జ్యోతి ఎడిటర్ జి వెంక ట్రావు, ఉషాకిరణాలు ఎడిటర్ ఎస్.కె హుమ్మాన్ భాష, వజ్రాయుధం ఎడిటర్ మంకాల రామకృష్ణ, శక్తి ఛానల్ స్టాఫ్ రిపోర్టర్ ఎస్ సాయిస్‌రెడ్డి, జన వార్త సబ్ ఎడిటర్ కాలేశావలి, టీవీ 8 స్టాఫ్ రిపోర్టర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కార్తీకం.. శివనామ స్మరణ

– కిటకిట లాడిన శివాలయాలు

ధ్వజస్తంభం వద్ద పూజలు చేస్తున్న మహిళా భక్తులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : కార్తీక మాసం అందు లోనూ సోమవారం రావడంతో శివ భక్తులు అయ్యప్ప మాలధారులు మహిళ లతో శివాలయాలు కిటకిట లాడాయి. తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. మండలంలోని ఈదరలోని గంగా పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి. పసుపు గల్లులో గంగా అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి. ఉమామహేశ్వరపురంలో గంగా పార్వతీ సమేత ఉమామహేశ్వర స్వామి. మారెళ్ళలో భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి. పెదవుల గల్లులో గంగ పార్వతి సమేత కోటేశ్వర స్వామి. పులిపాడులో గంగా అన్నపూర్ణ సమేత పూరీశ్వర స్వామి. పోలవరం లో భ్రమరాంబ సమేత చెన్న మల్లేశ్వర స్వామి ఆలయాల్లో కార్తీక పూజలు విశేషంగా సాగాయి. ఆలయాల్లో మహన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం. బిల్వార్చన. అమ్మవార్లకు కుంకుమార్చనలను నిర్వహించారు. పలువురు మహిళలు ఉదయాన్నే దేవాలయాలకు చేరుకొని దీపారాధన చేశారు. అలాగే ఉపవాసం ఉండి ప్రత్యేక పూజలు చేశారు శైవ క్షేత్రాలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

మాలదారులకు అన్నదానం

సద్ది కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్పలు

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో ఈ నీలంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి ఆల యం నందు మాలదా రులకు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వాహకులు ప్రారంభించారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి అమ్మవారి ఆలయంలో మాలదారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహి స్తున్నారు. 60 రోజులు పాటు అయ్యప్పలకు, దుర్గా భవానిలకు, శివ స్వాములకు అమ్మవారి మాలదారులకు, కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. మార్టూరు గ్రామానికి చెందిన పుట్టా చంద్రశేఖర్ రావు మరియు కొంతమంది దాత సహకారంతో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, పీఠాధిపతి వంకాయలపాటి అంజమ్మ (అమ్మ) తెలిపారు. ఈ అవకాశము స్వాములు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వంకాయలుపాటి సుబ్బా రావు, సాంబయ్య, శంకర్, శివయ్య వాసు వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్తీకమాస పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలో వెలసిన శ్రీ పాతాళ నాగేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న కార్తీకమాస పూజల్లో గిద్దలూరు శాసన సభ్యులు అన్నా రాంబాబు సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే అన్నాను వెదమంత్రాలు, పూర్ణ కుంభంతో ఆలయ ప్రధాన అర్చకులు, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందచేశారు. అనంతరం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పరిశీలించారు. సిఎస్ఆర్ శర్మా కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న జోనల్ స్థాయి పోటీలు సోమవారం ఫైనల్స్‌కు చేరుకోవడంపై ఆయాన అభినందించారు. అక్కడకు చేరుకున్న కలెక్టర్ క్రీడాకారులను ప్రోత్సహించేలా కొద్దిసేపు బ్యాట్ పట్టి అద్భుతంగా ఆడారు. ప్రకాశం జిల్లా జట్టుకు టంగుటూరు మండలానికి చెందిన తహసిల్దార్ చిరంజీవి నాయకత్వం వహించగా, నెల్లూరు జిల్లా జట్టుకు బోగోలు మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ నాయకత్వం వహించారు. చక్కగా ఆడి మానసిక ఒత్తిడి నుంచి కొంత ఉపశమనం పొందాలని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో ఏపీ రెవెన్యూ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

దేశ సమైక్యతకు మార్గదర్శకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్

విశాలాంధ్ర-బల్లికురవ : భారతదేశ సమైక్యతకు మార్గదర్శకుడుగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఖ్యాతిఘటించారని ఎంపీడీవో సిహెచ్ కృష్ణ అన్నారు. ఆయన జయంతిని జాతీయ సమైక్య దినంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నందున సోమవారం స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో సర్దార్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ 565 సంస్థానాలను, వలస రాష్ట్రాలను భారతదేశంలో విలీనమయ్యే విధంగా కృషి చేయటంతో ఉక్కుమనిషిగా వల్లభాయ్ పటేల్ పేరొందారని, అప్పటినుండి భారతదేశ ఉక్కు మనిషిగా పిలుచుకుంటూ ఆయన సేవలకు గుర్తింపు తెచ్చారన్నారు. ఈవోపీఆర్డి సీతామాలక్ష్మి మాట్లాడుతూ భారతదేశ తొలి ఉప ప్రధానిగా, భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా, ఖేడా ఉద్యమ సారథిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు అని 1950 డిసెంబర్ 15న గుండెపోటుతో మరణించిన ఆయనకు 1991 లో భారతరత్న పురస్కారం అందజేసి ప్రభుత్వం సముచిత గౌరవం కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ వీరరాఘవయ్య ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి వరకు ఈ-క్రాప్ట్ ముసాయిదా నమోదు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో ఖరీఫ్‌లో సాగుచేసినపంటల కు సంబంధించి అక్టోబర్ 28 నుండి నవంబర్ ఒకటో తేదీ వరకు ముసాయిదా నమోదు చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని ఎన్ మేరమ్మ సోమవారం తెలిపారు. కావున మండలంలోని గ్రామాలలో గల రైతులు సాగు చేసిన పంటలు వివరాలను రైతు భరోసా కేంద్రాలను సందర్శించడం జరుగుతుందన్నారు. పంటల నమోదు లో ఏమైనా మార్పులు ఉంటే అభ్యంతరాలు ఉంటే స్థానిక రైతు భరోసా కేంద్రాలలో తెలియజేయాలన్నారు.

'స్పందన' అర్జీలను త్వరగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : స్పందన అర్జీలను అధికారులు నిశిత పరిశీలనతో విచారించి సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టరు ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. "స్పందన" కార్యక్రమం సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ముందుగా "డయల్ యువర్ కలెక్టరు" కార్యక్రమాన్ని కలెక్టరు నిర్వహించారు. ఫోన్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన 4 ఫిర్యాదులను తెలుసుకొని వాటికి పరిష్కార మార్గం చూపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీల ద్వారా తమ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరును కోరారు. స్పందనలో 350 అర్జీలు నమోదయ్యాయి. తన పరిధిలోని వాటిని కలెక్టరు తక్షణమే పరిష్కరించగా కొన్నిటిని పరిశీలనకు, మరికొన్నిటిని విచారణకు ఆదేశించారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వము ద ృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. నిబంధనలు అనుసరించి అధికారులు పద్ధతి ప్రకారం పనిచేయాలని జిల్లా కలెక్టరు దినేష్ కుమార్ హెచ్చరించారు. స్పందన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ద్వారా మండల స్థాయి అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రజల అర్జీలను మండల, గ్రామ స్థాయిలోని అధికారులు సక్రమంగా పరిష్కరించక పోవడంతో బాధితులంతా జిల్లా కేంద్రానికి వస్తున్నారని ఆయన తెలిపారు. స్పందన అర్జీల పరిష్కారంపై జిల్లా నోడల్ అధికారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోవడంపై ఆయన అసంత ృప్తి వ్యక్తం చేశారు. స్పందనలో వచ్చే ప్రతి అర్జీని ఆన్ లైన్‌లో నమోదు చేయాలన్నారు. వాటిపై నిర్లిప్తంగా వ్యవహరించరాదన్నారు. ప్రజలకు సత్వరమే మంచి సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్దేశమును అధికారులు విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటి వరకూ జిల్లాలో 7,054 కేసులు నమోదయ్యాయన్నారు. అందులో 138 కౌంటర్ కేసులు నమోదయినప్పటికీ అధికారులు స్పందించక పోవడం ఏమిటని నిలదీశారు. గడచిన రెండు వారాలలో 236 కేసులు నమోదు కాగా 200 కేసులకు మాత్రమే సమగ్రంగా ఫైలు చేశారని మిగిలిన వాటిని చేయకపోవడంపై ఆరా తీశారు. స్పందన పోర్టల్లో గడువు తీరిన అర్జీలు ఉండరాదని జిల్లా కలెక్టరు హెచ్చరించారు. 48 గంటలలో పరిష్కరించాల్సిన వాటిపై అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. మూడు రోజులలో, వారం రోజులలో, నెల రోజుల గడువులో పరిష్కరించాల్సిన అర్జీలను గడువు దాటే వరకూ ఉంచరాదన్నారు. మండల స్థాయిలో అధికారులు సక్రమంగా పనిచేయకపోవడంతోనే అధిక స్థాయిలో అర్జీలు పునరావ ృతం అవుతున్నాయని ఆయన వివరించారు. ముఖ్యంగా కోర్టు కేసులకు సంబంధించిన అర్జీలను క్షుణ?ంగా పరిశీలించి, సమగ్ర వివరాలను కోర్టుకు పంపాలన్నారు. తుది తీర్పు వెలువడిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేసినప్పుడే మంచి ఫలితాలు లభిస్తాయని, అర్జీదారులలో సంత ృప్తి పెరుగుతుందన్నారు. వివిధ కారణాలతో విధి నిర్వహణలో ఉండి మ ృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం క్రింద ఐదుగురికి వివిధ శాఖలలో ఉద్యోగ నియామక పత్రాలను కలెక్టరు చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో భూసేకరణ ప్రత్యేక కలెక్టరు ఎస్. సరళా వందనం, ప్రత్యేక ఉప కలెక్టర్లు నారదముని, గ్లోరియా, జడ్.పి.సి.ఈ.ఓ. బి జాలిరెడ్డి, డి.ఆర్.డి.ఏ. పి.డి బి. బాబూరావు, సి.పి.ఓ. డి.వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

క్విస్‌లో జాతీయ ఐక్యతా దినోత్సవం

ర్యాలీలో పాల్గొన్న క్విస్ విద్యార్థులు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ కాలేజీ అఫ్ ఇంజినీరింగ్ మరియు క్విస్ కాలేజీ అఫ్ ఫార్మసీ ఏన్ ఎస్ ఎస్ యూనిట్ వాలంటీర్లు స్థానిక నేహూరు యూవ కెందరం వారు నిర్వహించిన జాతీయ ఐక్యతా దినోత్సవం అవగాహిన ర్యాలీలో పాల్గొని రాష్ట్రీయ ఏక్తా దివాస్ పై అవగాహనను కల్పించారు అని ప్రెసిడెంట్ నిడమానూరి నాగేశ్వరరావు మరియు సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి తెలియజేశారు అనంతరం ఫార్మసీ కళాశాలలో సెమినార్లు అంతర్ జాల క్విజ్ కాపిటషన్స్ ను నిర్వహించారు.ఈ అవహగాహన ర్యాలీ ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ నుంచి మినీస్టేడియం వరకు నిర్వహించారు అని తెలియజేసారు ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా జిల్ల కలెక్టర్ దినేష్ కుమార్,అడిషినల్ ఎస్పి నాగేశ్వరావు,మేయర్ గంగాడ సుజాత, డీస్పీ నాగరాజు, స్టెప్ సీఈఓ హరిబాబు, డాక్టర్ రవి కుమార్,సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సార్వభౌమత్వం, ఐక్యతను పెంపొందించడానికి అన్ని పాఠశాలలోని, కళాశాలల్లోని విద్యార్థులతో జాతీయ ఐక్యతా దినోత్సవ ప్రతిజ్ఞ చేయించాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధిశాఖ సూచించింది. ఈ దినోత్సవం నాడు విద్యార్థులతో ఐక్యతా ప్రతిజ్ఞను చేయించడంతో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితానికి సంబంధించి పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తమకనుబంధంగా ఉన్న అన్ని పాఠశాలలను "సీబీఎస్ఈ" కోరింది.. జాతీయ ఐక్యతా దినోత్సవం శుభాకాంక్షలు. అని తెలియజేసారు.మేయరు మాట్లాడుతూ గాంధీ మొదలుపెట్టిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని దాదాపు 300,000 మంది సభ్యులతో కలసి దాదాపు 15 లక్షల రూపాయల విరాళాలు సేకరించారు. విదేశీ వస్తు దహనంలో భాగంగా తనవద్దనున్న తెల్లదొరలు వేసుకొనే బట్టలను అగ్నికి ఆహుతి చేసారు. తన కుమార్తె మణి, కొడుకు దాహ్యాతో కలసి జీవితాంతం ఖాదీ బట్టలు వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. గుజరాత్‌లో మద్యపానం, అస్పృశ్యత, కులవిచక్షణలకు వ్యతిరేకంగా పనిచేసారు. 1931 కరాచి భారత జాతీయ కాంగ్రెస్ సదస్సుకు అధ్యక్షుడిగా ఎన్నికైనాడు. ఉప్పు సత్యాగ్రహం, 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమం మొదలగు ఉద్యమాలలో కూడా ప్రముఖ పాత్ర వహించాడు.అని కొనియాడారు ఈ కార్యక్రమములోక ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ , వైవీ హన్మంతరావు మరియు ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి దక్షిణామూర్తి గారు మాట్లాడుతు కాలేజ్ లో అక్టోబర్ 25 నుంచి 31 వరకు ఏన్ ఎస్ ఎస్ యూనిట్ వాలంటీర్లు అనేక కార్యక్రమాలు నిర్వహించారని అనంతరం జాతీయ ఐక్యతా దినోత్సవం ప్రతిజ్ఞ నిర్వహించారు అని తెలియజేసారు.

పెయ్య దూడల ఉత్పత్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పెయ్య దూడల ఉత్పత్తి పథకాన్ని పశు పోషకులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. నవంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో పశుసంవర్ధక శాఖ రూపొందించిన బ్రోచర్లను స్పందన సమావేశ మందిరంలో కలెక్టర్ ఆవిష్కరించారు. కృత్రిమ గర్భధారణతో ఆడ దూడలను పుట్టించడమే లక్ష్యమన్నారు. కేవలం రూ.1,350లతో పశుపోషకులకు సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రభుత్వమే రూ.850 లు రాయితీ కల్పిస్తుండగా, కేవలం రూ.500లు పశు పోషకులు వాటా ధనం చెల్లించాలన్నారు. మగ దూడ జన్మిస్తే రూ.250 లు తిరిగి చెల్లిస్తామనన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ బేబీ రాణి, తదితరులు పాల్గొన్నారు.

లక్కెపోగు కోటయ్య దారుణ హత్య

– పాత కక్షల కారణంతోనే ప్రత్యర్థుల చేతిలో హతం

లక్కెపోగు కోటయ్యను హతమార్చిన సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ శివరామకృష్ణారెడ్డి, ఎస్సై నాగ శివారెడ్డి

విశాలాంధ్ర-సంతమాగులూరు : మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన లక్కెపోగు కోటయ్య 38 ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో అద్దంకి నార్కెట్పల్లి హైవే లోని ఏల్చూరు శివారు రామిరెడ్డి పాలెం గ్రామం సమీపంలో దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకి వెళితే కామేపల్లి గ్రామానికి చెందిన లక్కెపోగు కోటయ్య గతంలో కామేపల్లిలో జరిగిన హత్య నేరాలలో ముద్దాయిగా ఉండి ప్రస్తుతం ఏల్చూరులో నివాసం ఉంటూ రాత్రి 11 గంటలకు సమయంలో మోటారు బైకు పై కామేపల్లి వచ్చి తిరిగి వెళుతూ ఉండగా ప్రత్యర్థులు దారి కాచి మోటారు బైక్ పై వెళుతున్న కోటయ్యను కర్రతో దాడి చేసి రోడ్డుపై పడవేసి బండరాతితో మొఖంపై కొట్టి హత్య చేసినట్లు తెలుస్తుంది. ఇతడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలానికి సంతమాగులూరు సిఐ శివరామకృష్ణారెడ్డి ఎస్సై నాగ శివారెడ్డి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట తరలించారు. కేసు దర్యాప్తు చేసి నిందితులను త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు.

డీజిల్ దొంగ ఈడీని సస్పెండ్ చేసి అరెస్టు చేయాలి

– 'స్పందన'లో కలెక్టర్‌కు వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.ఎస్. విశ్వనాథ్ పై మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర నాయకులు కొమ్ము సృజన్ మాదిగ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకునేందుకు ఫైలు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విశ్వనాథ్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి, అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని దళితులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. డీజిల్ దొంగ ఈడీ డౌన్ డౌన్, డ్రైవర్ గోపాల్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలి, ఈడీని సస్పెండ్ చేసి జైలుకు పంపాలన్న దళితులు నినాదాలతో కలెక్టరేట్ మార్గం హోరెత్తి పోయింది. దళిత హక్కుల పరిరక్షణ సమితి, మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన ఉద్రిక్తంగా మారడంతో, పోలీసులు కలెక్టరేట్ గేట్లు మూసివేశారు. దళితులు జిల్లా కలెక్టర్ ను కలిసేందుకు స్పందన భవన్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో, టూ టౌన్ ఎస్ఐ ఆందోళనకారులను చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. దీంతో కొమ్ము సుజన్ మాదిగ ఎస్సై అనుచిత ప్రవర్తన పట్ల మండిపడ్డారు. అగ్ర కులాల నిరసన వేదికలకు దూరంగా ఉంటున్న పోలీసులు, ఆత్మగౌరవం కోసం దళితులు రోడ్డు ఎక్కితే ఆందోళనను విచ్ఛిన్నం చేయాలని చూడటం సరికాదన్నారు. అంతట పోలీసులు స్పందన భవన్ కు వెళ్లి, దళితుల ఆందోళన గురించి కలెక్టర్కు తెలియజేశారు. కలెక్టర్ను కలిసేందుకు ఐదుగురు రావాలని అనుమతించడంతో, నీలం నాగేంద్ర, కొమ్ము సుజన్ మాదిగ, జనరాజు పల్లి ఆంజనేయులు, ఏలూరి శ్రీనివాసరావు, దారా అంజయ్యలు స్పందన భవన్ కు వెళ్లారు. ఈ సందర్భంగా నీలం నాగేంద్ర జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తో మాట్లాడారు. ఇందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ పై కొమ్ము సుజన్ మాదిగ, ఎస్సీ కార్పొరేషన్ ఉద్యోగస్తులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ జరిపిన జాయింట్ కలెక్టర్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునేందుకు ఫైలు పెట్టాలని కలెక్టరేట్ అధికారులను ఆదేశించారు.

వెలుగొండ ప్రాజెక్ట్ నిర్వాసితులకు పరిహారం ఏది..?

– టీడీపీ ఇన్‌చార్జ్ ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : వెలుగొండ ప్రాజెక్టును అధికారం చేపట్టిన ఆరు నెలల్లో పూర్తి చేస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం మూడేళ్లయినా భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించలేదని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. యర్రగొండపాలెం మండలంలోని కొలుకుల గ్రామంలో సోమవారం సాయంత్రం టీడీపీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరర్భగా ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో భూ నిర్వాసితులకు ఒక్కో కుటుంబానికి రూ.12.50 లక్షలు పరిహారం ఇస్తామంటే, నియోజకవర్గ నుంచి పోటీచేసి విజయం సాధించిన మంత్రి రూ.18 లక్షలు ఇస్తామని ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాడన్నారు. అప్పుడు చంద్రబాబు నాయుడు ప్రకటించిన నష్టపరిహారం రూ.12.50 లక్షలే చెల్లించడానికి వైసిపి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. వెనకబడిన పశ్చిమ ప్రకాశాన్ని జిల్లా చేయకుండా ఈ ప్రాంత ప్రజలను పూర్తిగా మోసం చేశారన్నారు. మూడున్నర ఏళ్లలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల బర్తీకి ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. పైగా తాము అధికారంలోకి వస్తే మద్యం అమ్మకాలు గ్రామాల్లో లేకుండా చేస్తామని చెప్పి ప్రస్తుతం ఊరూరా నాన్యతలేని మద్యాన్ని అమ్ముతున్నారన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా నిత్యవసర సరుకులు పెంచి పేదల నడ్డి విరుస్తున్నారన్నారు. ఇసుక వరి ధాన్య సేకరణలో అవినీతి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, టీడీపీ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, టీడీపీ మండల ముఖ్య నాయకులు కంచర్ల సత్యనారాయణ గౌడ్, వేగినాటి శీను, జిల్లా తెలుగు యువత కార్యదర్శి పాలడుగు వెంకట కోటయ్య, టీడీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

– రూ 99,61,477లక్షలతో అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర-అద్దంకి ; అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ ఎల్,ఎస్తేరమ్మ అధ్యక్షతన సోమవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు హాలు నందు మొక్కుబడిగా కొనసాగింది. సమావేశంలో అజెండాలో పొందుపరచిన రూ 99,61,477లక్షలతో చేపట్టనున్న పట్టణంలో 20 వార్డులలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఎటువంటి చర్చ లేకుండానే ఏకగ్రీవంగా తమ ఆమోదం తెలిపారు. సమావేశంలో కమీషనర్ టి,రవికుమార్, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు దేసు పద్మేష్,కన్నెబోయిన అనంతలక్ష్మీ,వార్డు కౌన్సిల్ సభ్యులు,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

అఖిల భారత యాదవ మహా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా 'మొర్రి' నియామకం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణానికి చెందిన యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్యను అఖిల భారత యాదవ మహాసంఘం రాష్ట్ర కార్యదర్శిగా శ్రీశైలం పుణ్యక్షేత్రంలో జాతీయ అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య యాదవ్ అధ్యక్షతన ఆదివారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నియామకపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోబడిన పిచ్చయ్య మాట్లాడుతూ యాదవుల అభివృద్ధికి, సంక్షేమానికి, ఐక్యతను పెంపొందించుటకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. తనను నియమించిన జాతీయ కార్యవర్గానికి, రాష్ట్ర కార్యవర్గానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్,జాతీయ కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వివిధ జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, ప్రకాశం జిల్లా అధ్యక్షులు మేకనబోయిన గురుప్రసాద్ యాదవ్, పల్లెబోయిన వెంకట రాజు యాదవ్, కుమార్ యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, బుర్రి వెంకటేశ్వర్లు,బండి రాజగోపాల్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

వరి పైరును పరిశీలించిన ఏవో

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని మోహిదిన్‌పురంలో వరి పంట పొలాలను ఏవో ఎస్కె మొహమ్మద్ సోమవారం పరిశీలించారు. దోమ పోటు నివారణకు పైమెట్రోజెన్ 120 గ్రాములు పిచికారీ చేయాలనీ తెలిపారు. గోటి నెర్రెలు వచ్చే వరకు ఆరబెట్టాలని సూచించారు. జింకు లోప నివారణకు చిలామిన్ జింక్, పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయాలన్నారు. తెగుళ్ల నివారణకు నాట్లు వేసే సమయంలో అర బస్తా, పొట్ట దశలో మరో అరా బస్తా పోటాష్ భూమిలో వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎ ఎ భారతి, రైతులు పాల్గొన్నారు.

బీఎల్వోలు క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించాలి

విశాలాంధ్ర-కనిగిరి : ఎమ్మెల్సీ ఓటును నమోదు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను బిఎల్వోలు విధిగా ఇంటింటికి తిరిగి పరిశీలించాలని లేకుంటే శాఖ పైన శాఖపరమైన చర్యలు ఉంటాయని తహసిల్దారు పుల్లారావు సోమవారం హెచ్చరించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ పుల్లారావు మాట్లాడుతూ గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయంలో ఉన్న బిఎల్వోలు కార్యాలయంలో కూర్చొని వాలంటీర్లను పురమాయించి ఓటు దరఖాస్తు ఫారాలను పరిశీలిస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. ఓటు దరఖాస్తు నమోదులో పొరపాట్లు జరిగితే బిఎల్వోలు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని ఎన్నికల కోడ్ నియమావళి ప్రకారం చర్యలు తప్పవని అన్నారు.

వర్షపు నీటికి అడ్డుగా నిర్మించిన గోడను తొలగించాలని వినతి

డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కాలనీవాసులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : వర్షపు నీటికి అడ్డుగా నిర్మించిన గోడను తొలగించాలని మండలంలోని మంగమూరు గ్రామంలోని చేలల బజారు వాసులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి గ్లోరియాకు వినతిపత్రాన్ని సమర్పించారు. గత 40 సంవత్సరాల నుండి సుమారు 40 కుటుంబాల వారిమి రైతుల వద్ద నుండి పొలాన్ని కొనుగోలు చేసి ఆ స్థలాల్లో ఇళ్లను నిర్మించుకొని నివసిస్తున్న మని పూర్వకాలం నుండి ఆ ప్రాంతం వర్షపు నీరు కామేపల్లి శ్రీనివాసరావు పొలం గుండా బయటికి వెళ్లేదని వారు తెలిపారు. సదరు కామేపల్లి శ్రీనివాసరావు వర్షపు నీరు బయటకు పోకుండా ఎత్తుగా అడ్డుగోడను నిర్మించారని దానివల్ల వర్షపు నీరు బయటకు పోకుండా ఇళ్ళలోకి వస్తుందని దానివల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. ఈ విషయమై మండల తాసిల్దార్ ఎంపీడీవో వీఆర్వో గ్రామ కార్యదర్శి తదితర అధికారుల తెలియజేశామని వారు వచ్చి సదరు శ్రీనివాస రావు తో మాట్లాడినా ఫలితం సూన్యమని వారు తెలిపారు. వర్షపు నీటికి అడ్డుగా ఉన్న గోడను తొలగించి వర్షపు నీరు బయటికి పోయే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు వినతిపత్రం సమర్పించిన వారిలో కాలనీవాసులు మంచికలపాటి శ్రీనివాసరావు మోహన్ తదితరులు ఉన్నారు.

నూతన భవనాలు ప్రారంభం



విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని గుమ్మలంపాడు గ్రామం నందు నూతనంగా నిర్మించిన పలు భవనాలను పీడీసీసి బాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు సోమవారం ప్రారంభించారు. 16 లక్షల రూపాయలతో నిర్మించిన సొసైటీ భవనాన్ని 18 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రహరీ గోడలను పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య ఎంఎల్ఏ టీజేఆర్ సుధాకర్ బాబు ప్రారంభించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 680 గృహాలను సందర్శించారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఎంపీపీ బి విజయ జడ్పీటీసీ దుంపా రమణమ్మ గ్రామ సర్పంచ్ షేక్ పాశ్చాసాహెబ్ సొసైటీ అధ్యక్షులు బొక్కిసం శివరామయ్య బొడ్డపాటి శ్రీనివాసరావు గ్రామ కార్యదర్శి ప్రతాప్ కుమార్ పలువురు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

చినరంగయ్య సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని చినగానిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పగడాల చిన్న రంగయ్య సేవలు మరువలేనివని గ్రామ సర్పంచ్ సర్పంచుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమేష్ పేర్కొన్నారు. చిన్న రంగయ్య 16వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండలంలో పలు గ్రామాల్లో చిన్న రంగయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాచర్ల జడ్పిటిసి సభ్యులు పగడాల శ్రీరంగం, గిద్దలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పగడాల రంగస్వామి, సర్పంచ్లు శిరిగిరి రమేష్, గోతమ్ వెంకటనారాయణ, నెమలిగుండ్ల రంగనాయక స్వామి ట్రస్ట్ అధ్యక్షులు బుజ్జి, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.